TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 61 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.24.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




## మేడారం జాతరకు జాతీయ పండుగ హోదా ఇవ్వాలి




ములుగు/గోవిందరావుపేట :అమృత్ తెలంగాణ: మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటానికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమన్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తామనీ, మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్‌లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పొరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్చాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ%ొ%% ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు.

అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు. సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గడ్డ నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు.

మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరను పునరుద్ధరించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, బాలునాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన అమెరికా వీసా ఫీజు మహిళలపై అధిక భారం




న్యూఢిల్లీ : అమృత్ తెలంగాణ: కొత్తగా వచ్చే హెచ్-1బీ వీసా దరఖాస్తులకు ఏక మొత్తంలో లక్ష డాలర్ల ఫీజు విధించాలని అమెరికా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం మన యువ మహిళా దరఖాస్తుదారులకు అశనిపాతంలా మారే అవకాశం ఉంది. సాధారణంగా హెచ్-1బీ వీసాలతో ఉద్యోగాలు చేసే వారు ఎక్కువగా పురుషులే. 2023-24లో అమెరికాలో ఉద్యోగాలు కొనసాగించేందుకు అనుమతి పొందిన వారిలో 74 శాతం మంది పురుషులు కాగా మహిళలు 26 శాతం మంది మాత్రమే ఉన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరేందుకు అనుమతి లభించిన వారిలో 37 శాతం మంది మహిళలు. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమిటంటే హెచ్-1బీ వీసాలు కలిగిన వారిలో పురుషులే అధికం. అయితే తాజాగా వీసాల కోసం దరఖాస్తు చేస్తున్న వారిలో మహిళలే ఎక్కువ సంఖ్యలో ఉండడం గమనార్హం. కానీ ఇప్పుడు దరఖాస్తు ఫీజును భారీగా పెంచేయడంతో వారు పెద్దగా ఆసక్తి చూపకపోవచ్చు.

హెచ్-1బీ వీసాల ద్వారా కొత్తగా ఉపాధి పొందాలనుకుంటున్న వారికి వచ్చే వార్షిక వేతనాలు సహజంగానే తక్కువగా ఉంటాయి. అదే అప్పటికే ఉద్యోగాలలో కొనసాగుతున్న వారి జీతాలు వీరితో పోలిస్తే ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు 2023-24లో కొత్తగా ఉద్యోగాలకు అనుమతి లభించిన వారి జీతాలు 77,000-1,30,000 డాలర్ల మధ్య ఉన్నాయి. అదే ఉద్యోగాలను కొనసాగిస్తున్న వారి జీతాలు 1,02,000-1,69,000 డాలర్ల మధ్య ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే కొత్తగా ఉద్యోగాలు పొందే వారి వీసా ఫీజును చెల్లించడం యాజమాన్యాలకు కష్టమవుతుంది. ఈ ప్రభావం ఎక్కువగా మహిళా దరఖాస్తుదారుల పైనే పడే అవకాశం ఉంది. ఎందుకంటే 2023-24లో అమెరికాలో కొత్తగా చేరిన మహిళా ఉద్యోగుల వార్షిక వేతనం 71,000-1,25,000 డాలర్ల మధ్య ఉంది. పురుషులతో పోలిస్తే మహిళల జీతాలు తక్కువగానే ఉంటున్నాయి. హెచ్-1బీ వీసాలు కలిగిన మహిళా ఉద్యోగులు పురుషుల కంటే తక్కువ వేతనాలు పొందుతున్న నేపథ్యంలో వారిని స్పాన్సర్ చేసేందుకు యాజమాన్యాలు ముందుకు రాకపోవచ్చు.

ఏదేమైనా కొత్తగా అమెరికా విధించిన ఫీజు భారం యువ దరఖాస్తుదారులపై%ొ%ముఖ్యంగా మహిళలపై ఎక్కువగా పడుతుంది. 35 సంవత్సరాల లోపు వయసు ఉండి, 2023-24లో కొత్తగా ఉద్యోగాలు పొందేందుకు అనుమతి పొందిన వారిలో 75 శాతం మంది మహిళలు కాగా 65 శాతం మంది పురుషులు. అంటే కెరీర్ ప్రారంభించే మహిళల పైనే ఎంట్రీ వ్యయం అధికంగా పడుతుందన్న మాట. అదే సంవత్సరంలో కొత్తగా ఉద్యోగాలు పొందేందుకు అనుమతి పొందిన మహిళల్లో 44 శాతం మంది మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసుకోగా పురుషుల్లో 39 శాతం మంది మాత్రమే ఆ పని చేశారు. బ్యాచ్‌లర్స్ డిగ్రీ మాత్రమే కలిగిన మహిళల వాటా కూడా తక్కువగానే ఉంది. డాక్టరేట్, ప్రొఫెషనల్ స్థాయిల్లో పురుషులు, మహిళల మధ్య వ్యత్యాసం పెద్దగా లేదు. పురుషులతో పోలిస్తే మహిళలకు ఎక్కువ విద్యార్హతలు ఉన్నప్పటికీ కొత్తగా దరఖాస్తు చేసే వారికే పెంచిన ఫీజులు వర్తిస్తాయి కాబట్టి మహిళల పైనే ప్రభావం అధికంగా పడుతుంది.

## ఘనంగా 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: 71వ జాతీయ చలన చిత్ర పురస్కార ప్రదానోత్సవం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. 2023 సంవత్సరానికిగానూ ఉత్తమ నటుడిగా షారూక్‌ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (ట్వల్త్ ఫెయిల్), ఉత్తమ నటిగా రాణీముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) పురస్కారాలను అందుకోగా, ఇదే వేడుకలో ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును మోహన్‌లాల్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ,'ఈ పురస్కారాన్ని నేను కలలో కూడా ఊహించలేదు. అంతా మ్యాజిక్ అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ పురస్కారంనా ఒక్కడికే కాదు ఇది మలయాళ సినీ పరిశ్రమకు చెందుతుంది. మరింత బాధ్యతగా పని చేస్తా' అని చెప్పారు.

ఇక టాలీవుడ్ నుంచి ఉత్తమ ప్రాంతీయ తెలుగు చిత్రంగా బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి పురస్కారాలు అందుకున్నారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ, నిర్మాత నిరంజన్ రెడ్డి, వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ జెట్టి వెంకట్ కుమార్ 'హనుమాన్' చిత్రానికి ఉత్తమ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో పురస్కారాలు స్వీకరించారు.

అదే చిత్రానికి బెస్ట్ యాక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వి జాతీయ పురస్కా రాలు అందుకున్నారు. సంగీత దర్శకుడు హర్షవర్ధన్ రామేశ్వర్ 'యానిమల్' చిత్రానికి ఉత్తమ నేపథ్య సంగీతం విభాగంలో అవార్డు అందుకోగా, 'గాంధీతాత చెట్టు' చిత్రానికి ఉత్తమ బాల నటిగా సుకృతి వేణి పురస్కారం స్వీకరించింది. అలాగే 'బేబీ' చిత్రానికి ఉత్తమ స్క్రీన్‌ప్లే రచయితగా సాయిరాజేష్, ఉత్తమ నేపథ్యగాయకుడిగా పీవీఎస్ఎన్ రోహిత్ పురస్కారాలను అందుకున్నారు.

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక కొట్టేయండి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సమయంలో నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె కోర్టులో సవాల్ చేశారు. తప్పుల తడకగా ఉన్న ఆ నివేదికను కొట్టేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్టు సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీవల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సబర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్టు సమాచారం.

## ఘోర విషాదం..రోడ్డు ప్రమాదంలో బావ, మరదలు దుర్మరణం..

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ఆ యువతి ఉద్యోగ కల సాకారమైంది.. బెంగళూరులో సోమవారం ఉద్యోగంలో చేరాల్సి ఉండగా ఈలోపే రోడ్డు ప్రమాదం బలితీసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్‌లో 44వ జాతీయ రహదారిపై సోమవారం ఉదయం సినిమా సన్నివేశం తలపించేలా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలం చిక్కేపల్లికి చెందిన రంజిత్‌కుమార్‌రెడ్డి (34) భార్యతో కలిసి పెద్దలపండగకు శనివారం పెద్దమందడి మండలం వెలటూరులో ఉన్న అత్తగారింటికి వచ్చారు. ఆయన మరదలు (భార్య సోదరి) గుడిబండ హారిక (23)కు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం వచ్చింది. సోమవారం ఉద్యోగంలో చేరాల్సి ఉండగా రంజిత్‌కుమార్‌రెడ్డితో కలిసి తెల్లవారుజామున కారులో శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరారు. రాజాపూర్ శివారులో జడ్చర్ల వైపు వెళ్తున్న కారు మరో వాహనాన్ని ఓవర్‌టెక్ చేసే క్రమంలో అదుపుతప్పి విభాగినిని ఢీకొని శంషాబాద్ వెళ్తున్న రంజిత్‌కుమార్‌రెడ్డి కారుపై పడింది. ప్రమాదంలో బావ, మరదలు అక్కడికక్కడే మృతి చెందారు. మరో కారు డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారు. కారులో ఇరుక్కొన్న మృతదేహాలను బాలానగర్ ఎస్సై లెనిన్, పోలీసులు, స్థానికులు బయటకు తీశారు. పోస్టుమార్టం కోసం జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## మరోసారి ఆగిపోయిన మెట్రో రైలు..



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణలో మరోసారి సాంకేతిక లోపం తలెత్తింది. భరత్‌నగర్ మెట్రో స్టేషన్ పరిధిలో రైలు అకస్మాత్తుగా ఆగిపోయింది. దాదాపు 8 నిమిషాలపాటు రైలు కదలకపోవడంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. మెట్రో అధికారులు ఈ ఘటనపై స్పందిస్తూ, చిన్న సాంకేతిక సమస్య కారణంగానే రైలు నిలిచిపోయిందని, త్వరగా పరిష్కరించి సర్వీసులు పునరుద్ధరించామని తెలిపారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





రిబ్బన కట్ చేస్తున్న అదిలాబాద్ ఎస్పీ అఖిల్, మహాజన్



జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ కి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రాథమిక పాఠశాల (MPP), పాత తోషం గ్రామం లో శ్రీ మదన్ గిత్తే, జై దేవి మెడికల్, గుడిహాత్నూర్ వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్య అతిథులు గా జిల్లా కలెక్టర్ రాజర్షి షా , జిల్లా ఎస్.పీ. అఖిల్ మహాజన్ లు పాల్గొనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు .


వైద్య శిబిరం ప్రత్యేకతలు :

నిపుణులైన వైద్యులచే అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు బీపీ, షుగర్, వైరల్ జ్వరాల పరీక్షలు రక్తపరీక్షలు, స్కానింగ్ సదుపాయం అవసరమైన మందుల ఉచిత పంపిణీ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రులు, రిమ్స్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని, అనారోగ్య బారిన పడిన మా తల్లిదండ్రులను రిమ్స్ లోనే వైద్య చికిత్సలు చేయించుకోవడం జరిగిందనీ ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు .. అంతకు ముందు కలెక్టర్, ఎస్పీలను గ్రామ ప్రజలు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు dmho, తహాశీల్దార్ , వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల నిర్మాణంలో పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



: హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో ఆమె జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రానున్న రోజుల్లో చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగానే పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. ప్రాజెక్టులు, రోడ్లు, గనులు, నీటిపారుదల పనులు, అటవీ అభివృద్ధి, పంచాయతీరాజ్, రోడ్లు%ఢ% భవనాలు వంటి శాఖల్లో చేపట్టే పనులకు అనుమతులు లభించిన వెంటనే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయని, ఆలస్యం లేకుండా సకాలంలో పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే అనుమతుల సమస్యల వల్ల పనులు నిలిచిపోకుండా, ముందస్తుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకుని సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంచుకోవాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే పనుల నిర్మాణాలు వేగవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, జిల్లా సర్వే రిపోర్ట్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, సంబంధిత అధికారులతో మార్క్ అవుట్, బేస్ మెంట్, తదనంతర నిర్మాణ దశలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 30లోపు అనుమతులు పొందిన అన్ని ఇళ్లకు మార్కౌట్ ప్రక్రియ పూర్తి చేసి, వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిరంతరం ఇళ్ల నిర్మాణంపై పర్యవేక్షణ చేయాలని, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, నిబంధనల ప్రకారం ప్రతి దశకు సంబంధించిన ఫొటోలు సంబంధిత వెబ్‌సైట్‌లో సమయానికి అప్‌లోడ్ చేయాలని చెప్పారు. జిల్లా స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను కలెక్టర్ వెల్లడిస్తూ, తెలంగాణ ప్రభుత్వం పేదలకు గృహాలు కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా ఇంద్రమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 9,161 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.(ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున, పీవీటీజీలకు ప్రత్యేకంగా) ఇందులో 60 శాంతం మార్క్ అవుట్లు పూర్తవగా, 50 శాతం పైగా ఇళ్లు బేస్‌మెంట్ స్థాయి వరకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 24 కోట్ల 68 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఆర్థిక సహాయం కావలసిన వారికి స్వయం సహాయక సంఘాలు (SHGs) దాదాపు రూ.3 కోట్లు రుణాలు అందిస్తున్నాయని తెలిపారు. గత 45 రోజుల్లో 20 రోజులు భారీ వర్షాలు కురిసినప్పటికీ, ప్రస్తుతం లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. ఇండ్ల నిర్మాణాల్లో ఎటువంటి సమస్యలు ఉన్నా సమీప ఎంపీడివో, తహసీల్దార్ కార్యాలయాలను సంప్రదించాలని, లబ్ధిదారులకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఎటువంటి వదంతులు, తప్పుడు సమాచారం నమ్మవద్దని, వేగవంతంగా నిర్మాణాలను పూర్తి చేస్తే, చెల్లింపులు క్రమంగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, ఎంపీడీవో సురేష్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవు - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**జందాపూర్ నందు జరిగిన ఘటనపై నిందితురాలిపై కేసు నమోదు.**
**సోషల్ మీడియా నందు విద్వేషాలు రెచ్చగొట్టేలా, దుష్ప్రచారం చేసేలా పోస్టులు చేసిన వారిపై, వాట్సాప్ గ్రూపు యజమానులపై చర్యలు తప్పవు, ప్రత్యేక బృందం ద్వారా నిఘా**
**నిందితురాలి పై శాఖా పరమైన చర్యలకు సిఫార్సు.**



అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జందాపూర్ గ్రామం నందు ప్రమాదవశాతూ వాహనం తో జరిగిన ఘటనపై నిందితురాలిపై రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఈ సంఘటనపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా నందు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టిన, వాట్సాప్ నందు షేర్ చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని, వాట్సప్ అడ్మిన్లు విషయాన్ని గమనిస్తూ ఉండాలని ఎలాంటి విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రవర్తించే లా ఉండే వారి సందేశాలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి పై చర్యలు తీసుకుంటూ వారి మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహిళపై శాఖా పరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. మహిళకు సంబంధించినటువంటి వీడియోలను ఎటువంటి వాట్సప్ గ్రూపులను ఫార్వర్డ్ చేయకుండా ఉండాలని, ఇతర మతాలను కించపరిచేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల సంయమనం పాటించాలని ఎలాంటి పుకార్లను వదంతులను నమ్మకుండా ఉండాలని సూచించారు. ఫార్వర్డ్ మెసేజ్లు ఆధారంగా జందాపూర్ కి వెళ్లి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఉన్నటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నిర్లక్ష్యంగా వాహనం నడిపి బతుకమ్మ గద్దెను కారుతో ఢీ కొట్టిన పంచాయతీ సెక్రటరీ పై కేసు నమోదు.

**జందాపూర్ గ్రామం లో సోమవారం ఉదయం జరిగిన ఘటన.**
**మహిళలతో బతుకమ్మ విషయంలో అసభ్యంగా దుర్భాషలాడి, మహిళల ఫిర్యాదుతో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, విచారణ.**
**మహిళపై శాఖపరమైన చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారులకు సిఫార్సు.**
**ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిదర్**
**నిందితురాలు వివరాలు**
**సుల్తానా బేగం, పంచాయతీ సెక్రటరీ జందాపూర్. అదిలాబాద్ రూరల్ మండలం.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి వివరాలలో సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలం జందాపూర్ గ్రామంలో ఉదయం సమయంలో, జందాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సుల్తానా బేగం నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ఎస్సీ కాలనీ నందుగల బతుకమ్మ గద్దె పైనుండి వాహనాన్ని తీసుకువెళ్లడంతో మరియు మహిళలతో నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ, మహిళల పట్ల బతుకమ్మ పట్ల దుర్భాషలాడిన సంఘటనపై మహిళల ఫిర్యాదుతో ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు పంచాయతీ సెక్రెటరీ సుల్తానా బేగంపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టడం జరుగుతుందని ఆదిలాబాద్ రూరల్ సీఐ కె ఫణిధర్ తెలియజేశారు. ఈ ఘటనపై మహిళా పై, శాఖ పరంగా మహిళ పై అధికారులకు నివేదికను పంపనునట్లు తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ఇతరులకు ప్రమాదం కలిగేలా మరియు సాంప్రదాయంగా జరుగుతున్నటువంటి పండుగలను అవమానించేలా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కలెక్టరేట్ లో ఘనంగా బతుకమ్మ సంబురాలు. పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



కొబ్బరికాయ కొడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



బతుకమ్మ సందర్భంగా కోలాటం ఆడుతున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బతుకమ్మలకు పూజలు చేశారు. సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతిరోజు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. అంతకుముందు పలువురు మహిళా ఉద్యోగులు వేసిన రంగవల్లులను కలెక్టర్ పరిశీలించారు. సామాజిక అంశాలపై అవగాహన పెంపొందేలా రంగవల్లులను రూపొందించిన ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డిఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, మహిళా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 7న వేలంపాట.

**టైర్లు, బ్యాటరీలు, వాహనాల వాడిన విడిభాగాలు, వాడిన ఇంజన్ ఆయిల్ వేలం.**
**ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ ఉదయం 10 గంటలకు ఆసక్తి గలవారు రాగలరు.**
**రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఎంటిఓ టి మురళి**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలోని పోలీసు వాహనాలకు సంబంధించి స్పేర్ పార్ట్స్ కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పోలీసు శాఖ రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ సర్వీస్అబుల్ స్పేర్ పార్ట్స్ (విడిభాగాలు) ఒక లాట్, బ్యాటరీలు, టైర్లు, వాడిన ఇంజన్ ఆయిల్ లకు అక్టోబర్ 7వ తారీకు రోజున ఉదయం 10 గంటలకు స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు బహిరంగ వేలం వేయబడునని తెలియజేశారు. ఆసక్తి గలవారు వివరాలకు రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి మురళి 8712659962 ఈ నెంబర్ కు సంప్రదించగలరని తెలియజేశారు.



# ఎస్కే లతీఫ్ సంతాప సభను జయప్రదం చేయండి

ఆలేరు రూరల్ :అమృత్ తెలంగాణ: సమాజంలో మతసామరస్యం కోసం చివరిదాకా పోరాడిన మహోన్నత వ్యక్తి ఎస్ కె లతీఫ్ సంతాప సభను జయప్రదం చేయాలని ఆవాజ్ కమిటీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఎగ్బాల్ కోరారు. ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం రోజున సమావేశంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 25న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో దివంగత నాయకులు ఆవాజ్ రాష్ట్ర నాయకులు, ముస్లిం సంచారజాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కే లతీఫ్ సంతాప సభ ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# పరామర్శిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి





నేనున్నాను ధైర్యంగా ఇస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ సిరికొండ మండల కేంద్రానికి చెందిన బొడ్డు నవీన్ (మండల కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి) మామ అయిన సంటి నర్సింలు అనే వ్యక్తి అనుకోకుండా ప్రమాదానికి గురైన ప్రమాద విషయాన్ని నవీన్ ద్వారా తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి . రిమ్స్ ఆస్పత్రిలో వారిని పరామర్శించి రిమ్స్ డైరెక్టర్, వైద్యాధికారులతో మాట్లాడి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం అందించాలని కోరడం జరిగింది. శ్రీకాంత్ రెడ్డి వెంట మావల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు

# నూతన చట్టాలతో ఎన్నో ప్రయోజనాలు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 23: నూతనంగా ఆవిష్కృతం అవుతున్న చట్టాలతో కక్షిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని సీనియర్ న్యాయవాదులు, సీనియర్ బిజెపి నాయకులు వడ్డేపల్లి శ్రీనివాసన్, ఏలేటి నరేందర్ రెడ్డి లు అన్నారు. మెట్ పల్లి బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లు ఇటీవల మీడియాషన్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ, మోడీ పాలనలో ఇటీవల మూడు పురాతన చట్టాల్ని మార్చిన విషయాన్ని గుర్తు చేసారు. మీడియాషన్ ఆక్ట్ వల్ల కూడా కేసుల పరిష్కారం లో వేగం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు నాంపల్లి మారుతి, కటకం వేణు గోపాల్ ఉన్నారు.

# విద్యుత్ సరఫరలో అంతరాయం రాకుండా అదనపు బ్రేకర్ల ఏర్పాటు

## యామపుర్, వేములకుర్తి లో పిడర్లకు బ్రేకర్ల ప్రారంభం

## జగిత్యాల ఎన్పీడీసిఎల్ ఎస్ఈ సుదర్శనం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 23 వినియోగదారులకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ తోపాటు విధ్యుత్ సరఫరలో అంతరాయం రాకుండా ఉండేందుకు అదనపు బ్రేకర్ల ఏర్పాటుచేసినట్లు జగిత్యాల ఎన్పీడీసిఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని యామపుర్,వేములకుర్తి గ్రామలలోని 33/11 కేవి సబిస్టేషన్ లలో పిడర్ల కు బ్రెకర్ లను స్దానిక అదికారులు,సిబ్బంది తో కలిసి ప్రారంభం చేశారు. ఈసందర్భంగా ఎస్ ఈ సుదర్శనం మాట్లాడుతూ సబిస్టేషన్ లలో రూ.20 లక్షలతో రెండుబ్రెకర్లను ఏర్పాటు చేసి వినియోగదారులకు మరింత నాణ్యమైన విధ్యుత్ ను అందిస్తున్నమన్నారు.అన్ని సబ్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్లు నిర్మాణం చేస్తున్నామని అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. రైతులు మోటారు పంపుసెట్లకు కెపాసిటర్ లు బిగించుకొని ఓవర్ లోడ్, లో ఓల్టేజ్ సమస్యలు అధిగమించవచ్చని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా రక్షించుకోవచ్చని, అందుకు రైతులు సహకారం అందించాలని కోరారు. రైతులకు లోడు భారం ఉంటే సిబ్బందిని ఆశ్రయిస్తే మరో ట్రాన్స్ఫార్మర్ మంజురు చేయిస్తామన్నారు. అనతరం ఉన్నత అదికారులను



విధ్యుత్ సిబ్బంది శాలువలతో సన్మాణించారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి డివిజన్ డిఈ మధుసూదన్,డిఈ ఎంఆర్ టి రవింధర్ ,ఎడి ఎస్పి యం అనిల్ కుమార్, ఇంచార్జి ఎడిఈ అమరెంధర్,ఇబ్రహీంపట్నం ఎఇ సతిష్, సబ్ ఇంజనీర్, రాజేశ్, ఎస్ ఎల్ ఐ పుల్లురి సాంబముర్తి,లైన్ మైన్ కోలిపాక రాజు, తంగళ్ళ పెల్లి శ్యామ్ ,అపరేటర్ శ్రీధర్, శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వేములకుర్తి కి జెఎల్ ఎం ను నియమిస్తాం

## జగిత్యాల ఎన్పిడిసియల్ ఎస్ ఈ సుదర్శనం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 23 విధ్యుత్ సిబ్బంది నియామకాల్లో వేములకుర్తి కి జెఎల్ ఎం ను నియమిస్తామని జగిత్యాల ఎన్పి డిసియల్ ఎస్ ఈ సుదర్శనం అన్నారు. మంగళవారం. విద్యుత్ సిబ్బంది కొరత తో గ్రామ పరిధిలో,సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో తీవ్రెక్కట్లు కలుగుతున్నాయని వేములకుర్తి గ్రామ రైతులు,నాయకులు ఎస్ ఈ సుధర్శనం కు వినతిపత్రం సమర్పించారు. వేములకుర్తి గ్రామంలో విద్యుత్ సబ్ స్టెషన్ పరిధిలో బర్దిపూర్, మూలరాంపూర్, వేములకుర్తి గ్రామాలకు లైన్మెన్ కొలిపాక రాజు మాత్రవే విధులునిర్వహిస్తున్నారని తన కిందిస్థాయి సిబ్బంది లేక దాదాపు 5 సవత్సరాల కాలం అవుతోంద నిగ్రామాలలో



ఎస్ ఈ సుదర్శనం కు వినతిపత్రం ఇస్తున్న యువకులు రైతులు

ఇండస్ట్రియల్స్, రైతులు కోసం విద్యుత్ సేవలకోసంతీవ్రఇకట్టుపడుతున్నారని వేంటనే సిబ్బంది నియమాలను చెప్పటాలని కోరుతూ ఎస్ ఈ వినతి పత్రం ద్వారా కోరారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి డిఈ మధుసూదన్, ఎఇ సతిష్,నాయకులు రాధరపు దేవదాస్, గుమ్మల నరేష్, అరె రమేష్, గుడ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షకొండ గ్రామ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్

## రాజేష్ ను శాలువాతో సన్మానించిన గ్రామ పెద్దలు




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 23 ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామ నూతన జీ పీ ఓ ( గ్రామ పరిపాలన అధికారి) గా బాధ్యతలు స్వీకరించిన, కారం రాజేష్ ను గ్రామపంచాయతీ కార్యాలయంలో శాలువతో మాజీ ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఎంపీటీసీల మండల ఫోరం మాజీ అధ్యక్షులు పొనకంటి వెంకట్ మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుక్కారం, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్. కారోబార్. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దగ్గుల అశోక్, అమందు రాజేందర్, దొంతుల శివకుమార్, తూటికుర్ల మనోజ్,దోమకొండ రాంప్రసాద్, బాయి పెద్ద లింగ రెడ్డి. తోకల శేఖర్. సల్వాల శంకర్. సల్వాల శ్రీనివాస్. లక్ష్మీపతి గౌడ్. తోకల నాడ్పి రాజన్న పాల్గొన్నారు.

# సహకార సంఘం పాలకవర్గం యధాతదం హైకోర్టు ఉత్తర్వులు జారీ




ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 23 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపుర్ సహకార సంఘ పాలకవర్గాన్ని వారం క్రితం తొలగిస్తూ జగిత్యాల జిల్లా సహకార సంఘ అధికారి మనోజ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని ఆరోపిస్తూ, సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న పాలకవర్గం తరపున హైకోర్టు న్యాయవాది దివకర్ రెడ్డి ద్వారా మంగళవారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై స్పందించిన హైకోర్టు, పాలకవర్గాన్ని యధాతధంగా కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# బీసీ సంఘంలోని 33 కులాలన్నీ ఒకే వేదికగా ఉండి కార్యకలాపాలు నిర్వహించేందుకు బీసీ కుల సాముదాయ భవన నిర్మాణ పనులను 3 నెలల్లో పూర్తి చేసి ఆయా కుల సంఘాలకు భవనాలను అప్పగించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఎమ్మెల్యే పాయల్ అన్నారు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ లో బీసీ కుల సంఘాల భవన నిర్మాణ సముదాయాన్ని బీసీ సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవవంలో కలియ తిరుగుతూ పనులను పరిశీలించారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... పనులను మూడు నెలల్లో పూర్తి చేసే దిశగా అధికారులు సైతం చర్యలు చేపట్టాలని సూచించారు. మరో మూడు, నాలుగు బీసీ లోని కుల సంఘాల భవనాలకు సైతం ఇదే ప్రాంతాల్లో భవనాలు నిర్మించేందుకు మరో 60 లక్షలతో అడ్మినిస్ట్రేషన్ అనుమతి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణం సైతం చేపట్టేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. వెనుకబడిన బీసీ కులాల అభివృద్ధి కోసం, స్కిల్ డెవలప్మెంట్ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. బీసీ సంఘం ప్రతినిధులు చిక్కాల దత్తు, నర్సా గౌడ్, అశోక్, నర్సములు, పలువురు బీజేపీ నాయకులు ఆకుల ప్రవీణ్. ధోని జ్యోతి. నగేష్ రాకేష్.రాజన్న. గంగాధర్ ఉన్నారు

# పూలనే పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణది

రాయపోల్ అమృత్ తెలంగాణ: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోతున్న నేటి కాలంలో వాటిని గుర్తు చేసుకుంటూ నేటి తరానికి అందించాల్సిన బాధ్యత, కర్తవ్యంగా భావిస్తూ ప్రాచీన సంప్రదాయం జానపద సాహిత్యాన్ని పరిరక్షించుకోవడం మన బాధ్యత. మంగళవారం రాయపోల్ మండలంలో మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ప్రపంచంలో పూలను పూజించే సాంప్రదాయం ఎక్కడా లేదు. కేవలం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుంది. ఏ దేవుడిని కలవాలన్న పువ్వులను ఉపయోగించి పూజలు చేస్తారు. కానీ పూలనే పూజిస్తూ తొమ్మిది రోజులు మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించే సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. తెలంగాణ ఆడబిడ్డలు ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సంబరాలు గ్రామాలలో కొనసాగుతున్నాయి. ప్రతిరోజు ప్రత్యేక పేరుతో బతుకమ్మను మహిళలు ఎంతో ప్రతిష్టాత్మకంగా బతుకమ్మను పూజిస్తారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడవరోజు ముద్ద పప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నాన్న బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్న ముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వరకు బతుకమ్మ సంబరాలను కుటుంబ సభ్యులు, ఆడపడుచులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. బతుకమ్మను తంగేడు, గునుగు, చామంతి పూలతోపాటు తీరొక్క పూవులతో బతుకమ్మ తయారుచేసి కోలాటాలతో బతుకమ్మ ఆటపాటలతో మహిళలు సందడి చేశారు.

# రఘునందన్ రావు మా రెండులక్షల కోట్ల నగదు ఎక్కడ??

## జీఎస్టీ పై మాజీ ఉపసర్పంచ్ బట్టు శేఖర్ సూటి ప్రశ్న

## జిఎస్టి పై సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 23 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్రదండి గ్రామ ఉపసర్పంచ్ బట్టు శేఖర్ మాట్లాడుతూ జీఎస్టీ పైబిజెపి నాయకులు రఘునందన్ రావు ఇచ్చిన స్టేట్మెంట్లో ఈనెల నుండి జీఎస్టీ భారంతగ్గడం వల్ల ప్రతికుటుంబానికి 15 వేల రూపాయలు మిగులుతున్నాయని చెప్పగా దానికి ఎర్దండి గ్రామ ఉపసర్పంచ్ శేఖర్ గారు స్పందిన్తూ మరి గత నెల,అంతకుముందు 2017 నుండి 2025 వరకు మాకోరుట్ల నియోజకవర్గం 90,000 కుటుంబాల డబ్బులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.. మొత్తంగా 8ఏళ్లుగా 15000చొప్పున 2లక్షల కోట్లు మా కోరుట్ల నియోజకవర్గ వాళ్ళివే మిగిలాయని అవి మాకు ఏం ఖర్చు చేశారని మా నియోజకవర్గాన్ని ఏమీ అభివృద్ధిచేశారని అడిగారు.. మా నిరుపేదలనుండి,మధ్యతరగతి కుటుంబాలనుండి జీఎస్టీ పేరున దోచుకొని వ్యాపారవేత్తలకు 12లక్షల కోట్లు రుణమాఫీ చేశారని, బిజెపిపాలిత రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయించి మమ్మల్ని దోచుకుంటున్నారని ఆగ్రహించారు.. హిందువులపేరిట రాజకీయం చేస్తూ మా నియోజకవర్గంలో ఒక్క హిందూదేవాలయం కూడా కట్టలేదని,మరిడబ్బులు అన్ని ఎక్కడ పుస్తెలతాడు అమ్ముకొని రాజకీయాల్లోకివచ్చి ఇప్పుడు కోటీశ్వరుడైన బండిసంజయ్ కి ఇచ్చారా,లేదా అరవింద్ దగ్గర పెట్టారా అని అడిగారు... 15000 మిగులుతున్నాయని చెప్పేమీరే గత ఎనిమిదిసంవత్సరాలుగా మా 15000 ఏమయ్యాయని




ఆవిషయాన్ని మాకు తెలుపాలని ఉప సర్పంచ్ శేఖర్ రుద్ర గారు నియోజకవర్గ యువత ప్రశ్నించడంలో ముందుకు రావాలని కోరారు

# లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ , సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన కోరుట్ల ఎంఎల్ఏ డా.కల్వకుంట్ల సంజయ్.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించాలని కోరిన ఎంఎల్ఏ

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 23,మండల కేంద్రమైన మల్లాపూర్ లో కోరుట్ల నియోజక వర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ దుర్గా దేవి (గాయత్రి దేవి) అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎంపిడిఓ కార్యాయంలో మండలానికి చెందిన పలు గ్రామాల లబ్ధిదారులకు 3,103,596 ముప్పై ఒక లక్షల మూడువేల ఐదు వందల తొంబై ఆరు రూపాయల విలువైన 31 మందికి కళ్యాణ లక్ష్మీ ,మరియు 674,500 ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల ఐదువందల రూపాయల విలువగల 26 సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫల మైందన్నారు ఆరు గ్యారంటీ లు ఎక్కడ కూడా అమలు జరగడం లేదని ,ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు . రెండు సంవత్సరాలు కూడా నిండని ఈ ముఖ్యమంత్రి ఇప్పటికీ 50సార్లకు పైగా



డిల్లీకి వెళ్ళడంలో ఉన్న శ్రద్ధ ,ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో లేదని,కమీషన్ల రూపంలో ప్రజలను నానా గోసలు పెడుతున్నారని ప్రభుత్వాన్ని ఎండగట్టారు యూరియా కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు .కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి అంశంలో,ప్రతి రంగంలో,ప్రతి పథకం అమలు చేయడంలో ముందున్న తెలంగాణ, కాంగ్రెస్ పాలనలో ఎంతో వెనకబడి పోయిందని, ఈ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు నమ్మకం పోయిందని ప్రజలు బిఆర్ఎస్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు వచ్చేస్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఆదరించాలని ఎంఎల్ఏ కోరారు ఈ కార్యక్రమంలో ఎంఆర్వో రమేష్ గౌడ్, మల్లాపూర్ మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు బద్దం అంజిరెడ్డి, మొగిలిపేట మాజీ ఎంపీటీసీ ఓస సత్తెమ్మ రాజారెడ్డి ,ముద్దం శరత్,కదుర్క నర్సయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## జీఎస్టీ తగ్గింపుతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు సామాన్యుల సంక్షేమమే బిజెపి ధ్యేయం అదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్జీఎస్టీ సామాన్య మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా భాజపా ప్రభుత్వం జీఎస్టీ లో సమూల మార్పులను తీసుకొచ్చిందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు మంగళవారం mla క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో ఉన్న నాలుగు స్లాబ్ లను రెండు స్లాబ్ లకు తీసుకొని రావడం అందులోనూ సామాన్యులు మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే అనేక వస్తువుల్లో టాక్స్ను తొలగించడం కొన్ని వస్తువులకు 05. శాతం కుదించడం వల్ల పేదలకు మేలు జరిగిందని ఆయన అన్నారు వస్తువుల ధరలు తగ్గడం వల్ల కొనుగోలు సామర్థ్యం పెరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్రంలో 3.25 కోట్ల మందికి ప్రయోజనం చేకూరడంతో పాటు 35 నుంచి 40 వేల కోట్లు ఆదా అవుతుంది అని ఆయన తెలిపారు నరేంద్ర మోడీ ప్రధానమంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పార్లమెంట్లో తీసుకునే నిర్ణయాలతో దేశం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు మేలు జరుగుతుంటే కొన్ని పార్టీలు గగ్గోలు పెడుతున్నాయని రాష్ట్రాల ఆదాయం తగ్గుతుందని రాద్ధాంతం చేస్తున్నారు జీఎస్టీ ని సరళీకృతం చేస్తున్న సమయంలో ధరలు పెరిగాయని విమర్శించిన పార్టీలే నేడు మరోలా అంటున్నాయని ఆయన అన్నారు ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన సామాగ్రి ధరలు తగ్గడం వల్ల పేదలకు వ్యవసాయ రంగంలో రైతులు ఉపయోగించే పనిముట్ల ధరలు తగ్గడం వల్ల అనేకమంది రైతులకు ప్రయోజనం చేకూరిందని ఆయన అన్నారు ప్రపంచంలోని పలు దేశాలు ఆర్థిక మాంద్యంతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ప్రధానమంత్రి పేదల సంక్షేమమే లక్ష్యంగా ధరలు తగ్గింపును చేపట్టడం అభినందనీయమని ఆయన అన్నారు జీఎస్టీ వల్ల కలిగిన ప్రయోజనాలను భాజపా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ పక్కన జి క్రాంతికుమార్

కార్యకర్తలతో పాటు వ్యాపారవేత్తలు ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు.. విరుతోపాటు బిజెపి నాయకులు దినేష్ మాటోలియా. గటీకా క్రాంతి. ఆకుల ప్రవీణ్. వేద వ్యాస్. రాకేష్. గంగాధర్. భీమ్సేన్ రెడ్డి. సూర్య కిరణ్ .నగేష్ రెడ్డి మోహన్ అగర్వాల్. కృష్ణ తదితరులు ఉన్నారు

## నూతన హనుమాన్ మందిరం వద్ద నూతన షెడ్డును ప్రారంభించిన బోథ్ నియోజక వర్గ ఆడే గజేందర్

**అడిగిన వారంలో రోజుల్లో షెడ్ వేయించిన ఆడే గజేందర్ ధన్యవాదాలు - బుద్ధికొండ గ్రామస్తులు**

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండలంలోని బుద్ధికొండ గ్రామంలో నూతన హనుమాన్ మందిరం వద్ద నూతన షెడ్ ను ఈ రోజు ఆడే గజేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. గత వారం రోజుల ముందు బుద్ధికొండ గ్రామస్తులు మరియు యువకులు అందరూ కలిసి మాకు నూతన హనుమాన్ మందిర్ వద్ద రేకుల షెడ్డు అవసరం ఉందని ఆడే గజేందర్దృష్టికి తీసుకెళ్లారు వారం రోజులోనే షెడ్ నిర్మించిన ఆడే గజేందర్ గారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు అడిగిన వెంటనే మాకు షెడ్ నిర్మించి ఇచ్చిన ఆడే గజేందర్ గ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ మీకు ఎలాంటి అవసరం ఉన్నా ఎల్లవేళలా



ఆడే గజేందర్ ను సన్మానిస్తున్న గ్రామస్తులు

అందుబాటులో ఉంటానని, ఏ అవసరం ఉన్న తన దృష్టికి తీసుకొస్తే తప్పకుండా పరిష్కరిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు అందరు పాల్గొన్నారు

## తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు చేస్తున్న ధర్మ పోరాటానికి తాము పూర్తిగా మద్దతుగా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఎస్సీ వర్గీకరణ చట్టం ద్వారా SC లలో 59 కులాలు ఉండగా మిగతా 58 కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని శాసనమండలి సభ్యులు శ్రీ తీన్మార్ మల్లన్న గారిని. తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్.. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న ) తెలంగాణ మాల యూత్ జేఏసీ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి. తెలంగాణ మాల విద్యార్థి జేఏసీ అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది మాదాసు రాహుల్.. మాల యూత్ JAC నాయకులు ప్రణయ్ కుమార్ ల ప్రతినిధి బృందం తీన్మార్ మల్లన్న గారి కార్యాలయంలో స్వయంగా కలిసి జీవో నెంబర్ 99 వల్ల ఎస్సీలలోని 58 కులాలు విద్యా ఉద్యోగాల్లో ఏవిధంగా నష్టపోతున్నారో గణాంతాలతో సహా వివరించారు EWS వారికి 10% రిజర్వేషన్ ఇచ్చి.. ఎస్సీలను మాత్రం గ్రూప్ వన్ టూ త్రీ గా విభజించి అత్యంత వెనుకబడిన58 ఎస్సీ కులాలకు రోస్టర్ విధానంలో పూర్తిగా అన్యాయం చేసినారని తీన్మార్ మల్లన్నకు వివరించారు. తనను కలిసిన మాల సంఘాల జేఏసీ నాయకులతో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ మాల సంఘాల జేఏసీ నాయకులు చేస్తున్న ధర్మ పోరాటానికి తాము పూర్తిగా మద్దతుగా ఉంటామని.. ఎస్సీ లోని 59



తీర్మాల్ మల్లన్నకు వినతిపత్రం అందజేస్తున్న మాల సంఘం నాయకులు

కులాలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వద్ద తమ వాదనలు వినిపిస్తామని తెలిపారు

## బీఆర్ఎస్ లో చేరిన బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు కిసాన్ మోర్చా మండల కార్యదర్శి ఉయిక గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు గస్కంటి సంజీవ్, బిజెపి నాయకులు చెట్పల్లి సంతోష్, రవి గులాబీ కండువా కప్పుకున్నారు. నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మాట్లాడుతూ రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని అనిల్ జాదవ్ నాయకత్వంలోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో



బి ఆర్ఎస్ పార్టీలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సైతం బీఆర్ఎస్ పార్టీ విజయడంఖా మోగియ్యనుందని ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, నాయకులు సాబ్లే సంతోష్ రాథోడ్ రాజశేఖర్, రాథోడ్ సురేందర్, గులాబ్, లక్ష్మణ్, గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ మురళి, గోపి, వెంకటరమణ, చవాన్ రాంకుమార్ గార్లతో పాటు తదితరులు ఉన్నారు

## ఆ కామెంట్స్ నన్ను బాధించాయి అంటున్న జాన్వీ కపూర్......



బాలీవుడ్ లో అతిలోక సుందరి శ్రీదేవి కూతురు అనే బ్రాండ్ ఇమేజ్ తో హీరోయిన్ గా అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. ఈ అమ్మడు కెరియర్ ఆరంభం నుంచి కమర్షియల్ సినిమాలు కంటే కథాబలం ఉండి తనని తాను ఎస్టాబ్లిష్ చేసుకునే సినిమాలే ఎక్కువగా చేస్తూ వస్తుంది. రెండో సినిమానే ఏకంగా బయోపిక్ కథని ఎంపిక చేసుకొని అందరికి షాక్ ఇచ్చింది. ఈ మూవీతో కూడా ఆమె మెప్పించింది. ఇక ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఈ అమ్మడు వరుస సినిమాలు చేసుకుంటూ వెళ్తుంది. ఇప్పుడు కమర్షియల్ సినిమాల వైపు దృష్టి పెడుతుంది. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవడంతో కమర్షియల్ హీరోయిన్ గా ఎస్టాబ్లిష్ అయ్యే ప్రయత్నం మొదలు పెట్టింది. ఇదిలా ఉంటే తాజాగా ఈ అమ్మడు ఓ ఇంటర్వ్యూలో తన కెరియర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. సినిమా ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టిన ఆరంభంలో చాలా మంది తనని నెపోకిడ్ అంటూ సోషల్ మీడియాలో దారుణంగా విమర్శిస్తూ కామెంట్స్ చేసేవారు. నటన రాకుండా ఎందుకు హీరోయిన్స్ అయిపోతారో అంటూ వేధించారు. ఆ కామెంట్స్ చూసినపుడు తీవ్రంగా బాధేసింది. కొన్ని సందర్భాలలో ఆ కామెంట్స్ చూసి కన్నీళ్లు వచ్చేవి. ఎంత బెటర్ గా నటించి మెప్పించే ప్రయత్నం చేసిన కూడా ప్రతి సారి కూడా నెపోకిడ్ ఆమె విమర్శలు వినిపిస్తూ ఉండేవి. తల్లిదండ్రులు సెలబ్రిటీలుగా వారి పిల్లలు సెలబ్రిటీలుగా నటిగా కెరియర్ ఎంచుకొకూడదా అని వారి విమర్శలు చూసినపుడు అనిపించేది.

## ఆ మహిళలతో ఉండటం ఆనందంగా ఉంది - అడవి శేష్


టాలీవుడ్ లో తన మార్క్ స్టోరీ టెల్లింగ్ తో ఎంతో పేరు తెచ్చుకున్నాడు అడవి శేష్. ప్రత్యేక కథలతో థ్రిల్లింగ్ సస్పెన్స్ నేపథ్యంలో సినిమాలు తీస్తూ హిట్ మీద హిట్ కొడుతున్నాడు. తాజాగా హిట్-2తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు ఈ టాలర్ స్టార్. తాజాగా ఈ హీరో తన ఇన్ స్టా వేదికగా చేసిన ఓ పోస్టు చాలా మందిని ఆకట్టుకుంటోంది. అందులో అడవి శేష్ తో పాటు బాలీవుడ్ డైరెక్టర్ ప్రొడ్యూసర్ కొరియోగ్రాఫర్ అయిన ఫరాఖాన్ బుట్ట బొమ్మ పూజా హెగ్డేతో కలిసి ఉన్న పిక్ ను పోస్టు చేశారు. ఫరాఖాన్ డైరెక్టర్ గా అడవి శేష్ - పూజా హెగ్డే హీరోహీరోయిన్లుగా ఓ సినిమా తెరకెక్కనుందని అనుకుంటే పొరబడినట్లే. ఎందుకంటే వీరు కలిసింది సినిమా కోసం కాదు. హైదరాబాద్ లో జరిగిన ఫిక్కీ సమావేశానికి వీరు హాజరయ్యారు. ఓ పిక్ లో అడవి శేష్ ఫరాఖాన్ పూజా హెగ్డేతో పాటు ఫిక్కీ ఫ్లో మాజీ ప్రెసిడెంట్ పింకీ రెడ్డితో కలిసి కనిపించారు. మరో పిక్ లో అడవి శేష్ ఫరాఖాన్ పింకీ రెడ్డి ఉన్నారు. ఈ రెండు పిక్స్ పోస్టు చేసిన అడవి శేష్.. వీరితో అద్భుతమైన సమయాన్ని గడిపినట్లు క్యాప్షన్ ఇచ్చారు. సూపర్ వైబ్రంట్ ఫరా ఖాన్ లవ్లీ పూజా హెగ్డే లాంటి విజయవంతమైన విద్యావంతులైన మహిళలతో కలిసి సమావేశంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పోస్టులో పేర్కొన్నాడు. ఈ యంగ్ హీరో వరుస విజయాలు అందుకుంటూ దూసుకుపోతున్నాడు. గూఢచారి ఎవరు మేజర్ తో హ్యాట్రిక్ విజయాలు సాధించిన అడవి శేష్.. ఇప్పుడు డబుల్ హ్యాట్రిక్



పై కన్నేశాడు. ఈ క్రమంలో ఇటీవలె హిట్-2 తో మరో భారీ సక్సెస్ ఖాతాలో వేసుకున్నాడు. దీంతో తదుపరి రెండు సినిమాలతోనూ హిట్లు అందుకుని డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయాలని ప్లాన్ వేశాడు. ఈక్రమంలోనే గూఢచారికి సీక్వెల్ గా జీ-2 ను పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిస్తున్నట్లు ప్రకటించారు. మేజర్ తో దక్కిన పాన్ ఇండియా క్రేజ్ ని ఎన్ క్యాష్ చేసుకునేలా ఈ సీక్వెల్ ప్లాన్ చేస్తున్నారు.

## జిగేల్ అనిపించేలా నిధి సోషల్ సోయగాలు..!

ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ సినిమాల లెక్క ఎలా ఉన్నా సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. ఇస్మార్ట్ శంకర్ తర్వాత కేవలం ఒకటి రెండు సినిమాలే చేసిన అమ్మడు ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తుంది. ఆ సినిమాపై చాలా హోప్స్ పెట్టుకుంది నిధి. గల్లా అశోక్ డెబ్యూ మూవీ హీరో లో నటించిన అమ్మడు మరో సినిమాకు సైన్ చేయలేదు. తమిళ్ లో సినిమాలు కొన్ని చేసి అక్కడ క్రేజ్ ఏర్పరచుకుంది. అయితే తెలుగులో ఛాన్స్ లు రాక చేయట్లేదా లేక వచ్చిన అవకాశాలను అమ్మడు కాదంటుందా అన్నది తెలియాల్సి ఉంది.పవన్ సినిమా తప్ప నిధి అగర్వాల్ మరో తెలుగు సినిమాకు సైన్ చేయలేదు. ఇక సినిమాలతో సంబంధం లేకుండా అమ్మడు సోషల్ మీడియాలో రెచ్చిపోతుంది. నిధి అగర్వాల్ ఫోటో షూట్ సోషల్ మీడియా ఫ్యాన్స్ కి స్పెషల్ సర్ ప్రైజ్ అందిస్తున్నాయి. లేటెస్ట్ గా నిధి తన క్రేజీ లుక్స్ తో మరోసారి తన ఫ్యాన్స్ అండ్ ఫాలోవర్స్ ని బుట్టలో వేసుకునే ప్రయత్నం చేసింది. స్లీవ్ లెస్ జాకెట్.. తొడలు కనిపించేలా మిడ్డితో అమ్మడి ఫోటో షూట్ అదరహో అనిపిస్తుంది. అలా క్యూట్ గా చూస్తున్నా తన చూపుల మాయలో పడిపోయి ప్రేక్షకులు గిల గిల తన్నుకుంటున్నారని చెప్పొచ్చు. నటిగా తనని తాను ప్రూవ్ చేసుకోవాలనే తాపత్రయం ఉన్నా అవకాశాలు పెద్దగా లేకపోయే సరికి సోషల్ మీడియాలో ఫోటో షూట్స్ తో రెచ్చిపోతుంది అమ్మడు. అంతేకాదు సోషల్ మీడియాలో తనకున్న ఈ క్రేజీ ఫాలోయింగ్ చూసి ఆమెతో ప్రొడక్ట్ ప్రమోషన్స్ చేయించుకుంటున్నారు. వాటి వల్ల కూడా ఆదాయం వస్తుండటంతో అమ్మడు అలా కూడా సంపాదిస్తుంది.



ఇన్ స్టాగ్రాం ఓపెన్ చేస్తే చాలు నిధి తన యాడ్స్ తోనే కెరీర్ కొనసాగిస్తుందని అనిపిస్తుంది. వీరమల్లు సినిమా రిలీజ్ అయ్యాక ఏమన్నా మళ్లీ తెలుగులో నిధి అగర్వాల్ బిజీ అయ్యే ఛాన్స్ ఉందేమో కానీ ప్రస్తుతం నిధి కేవలం సోషల్ మీడియాతోనే టైం పాస్ చేస్తుంది. ఆమెను ఇన్ స్టాగ్రామ్ లో చూసి సంతృప్తి చెందుతున్న ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అందుకే నిధి గేర్ మార్చి తన సినిమాల వేగాన్ని పెంచితే ఈ క్రేజ్ డబుల్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. మరి నిధి అగర్వాల్ తన సినిమాల విషయంలో ఆలోచన మార్చుకుంటుందా లేదా అన్నది చూడాలి.




## ప్రియాంక జవాల్కర్ .. హద్దులు దాటేస్తోందిగా..



యంగ్ హీరోయిన్ ప్రియాంక జవాల్కర్ తెలుగు అభిమానులకు పరిచయం అవసరం లేని పేరు. ఇక ఈ ముద్దుగుమ్మ గ్లామర్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తొలిచూపులతోనే గుండెల్ని కొల్లగొట్టే అందం ఆమె సొంతం. అచ్చమైన తెలుగు హీరోయిన్ గా ప్రేక్షకులను అలరిస్తోంది. అలా ఓ వైపు సినిమాలు మరో వైపు హాట్ హాట్ సొగసులతో కుర్ర కారు గుండెల్ని పిండేసేలా రచ్చ చేస్తోంది. గ్లామర్ విందుతో మతులు పోగొట్టే ఈ బ్యూటీ.. అదిరిపోయే అవుట్ ఫిట్ లో దర్శనమిస్తూ రోజు రోజుకూ మరింతగా మతులు పోగొడుతోంది.ఈ మధ్య తగ్గేదే లేదు అంటూ యమా ఉషారెక్కిస్తుంది అభిమానులను. నిత్యం సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటూ హాట్ ట్రెండీ లో ఫోజులిస్తోంది. హాట్ క్లీవేజ్ షోతో మత్తెక్కిస్తోంది. రోజు రోజుకీ తెగ మెరిసిపోతూ కవ్వి కవ్విస్తోంది. అందం అంత నాదగ్గరే ఉందంటూ తెగ ఎక్సపోసింగ్ చేస్తూ కుర్ర కారుకి చమటలు పట్టిస్తుంది. ట్రెడిషనల్ వేర్ ట్రెండీ వేర్ లో దర్శనమిస్తూ ఫాలోయర్స్ ను ఊర్రూతలూగిస్తోంది. తాజాగా మరో కొత్త ఫోటో షూట్ ను పోస్ట్ చేసింది. ఇవి చూస్తుంటే ప్రస్తుతం ప్రియాంక దుబాయ్ లో ఉన్నట్టు తెలుస్తోంది. వేకేషన్ కోసం అక్కడికి వెళ్లిందా? లేదా ఏమైనా చమూవీ షూటింగ్ కోసం వెళ్లిందా? అన్నది క్లారిటీ లేదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com